ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 13 డిసెంబరు , 2025 | పేజీలు : 06

## టాలెంట్ టెస్ట్‌లో ఎస్‌వి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అల్లం కిరణ్ మెమోరియల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో బెస్ట్ సైన్స్ స్టూడెంట్ అవార్డును పట్టణంలోని ఎస్‌వి మోడల్ హైస్కూల్ విద్యార్థినిలు అందుకున్నారు. పాఠశాల విద్యార్థులు ఆర్.నిహారిక, వి. దీక్షితలను పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాం సుందర్, డైరెక్టర్ విశాలక్ష్మీ లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయంతో పాఠశాలకు గౌరవం తీసుకొచ్చి న విద్యార్థినిలను వారు ప్రశంసిస్తూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఈ విజయానికి కారణమన్నారు.







## సిపిఐ, సిపిఐ బలపర్చిన అభ్యర్థులనే గెలిపించండి

### సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/మోటకొండూరు** : స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ, సిపిఐ బలపర్చిన సర్పంచ్, వార్డు మెంబర్లు బడుగు బలహీన వర్గాల అభ్యర్థులనే అధిక మెజార్టీతో గెలిపించాలని నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం అన్నారు. ఆయన శుక్రవారం మోటకొండూరు మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజల్లో ఉంటూ ప్రజలకు అవసరమైన సేవలు అందించే నాయకులను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ప్రజల కోసం ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే వారిని సర్పంచిగా ఎన్నుకోవాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్, రేగు సిద్దయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వంగపల్లి శ్రీనివాస్, ఇందిర కాంగ్రెస్ మండల నాయకులు సిరబోయిన మల్లేష్ యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి సిపిఐ గాధగాని మాణిక్యం, టిఆర్ఎస్ మోటకొండూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య, సిపిఐ బిఆర్ఎస్ నాయకులు ఆలేటి బాలరాజు, బీరకాయల మల్లేష్, గణేశ్, జీవికలపల్లి పాండు, గొట్టిపాముల సునీల్, బొట్ల నర్సింలు, అనంతుల జంగారెడ్డి, స్వామి, మహేందర్, రేగు యాదయ్య, లక్ష్మి నారాయణ, బీరయ్య, పాండు, ఎత్తరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ అభివృద్ధికి తోడ్పడతా : ఎమ్మెల్సీ

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : మల్లిగూడెం గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన తోడ్పాటు ఉంటుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం వాగ్దానం చేశారు. యాదగిరిగుట్ట మండలంలో ఆయన పర్యటించి మల్లిగూడెం నూతన సర్పంచ్‌గా ఎన్నిక కావడం ఎంతో అభినందనీయమని సర్పంచ్ స్వప్నను అభినందించారు. విద్యావంతురాలైన స్వప్న అతి చిన్న వయసులో ఎన్నికల్లో విజేతగా నిలిచి భవిష్యత్ తరానికి ఆదర్శమైనదన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. చిన్న కందుకూర్ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన వార్డు సభ్యుడు కాటం శ్రీకాంత్‌ను అభినందించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి కలపల్లి మహేందర్ మాతృమూర్తి ఇటీవల మరణించినందున ఎమ్మెల్సీ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డితో పరామర్శించారు. జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు కళ్యాణ్ కృష్ణ, ఎం.డీ. ఇమ్రాన్, జిల్లా సమితి సభ్యుడు బబ్బూరి శ్రీధర్, యాదగిరిగుట్ట మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పెంటయ్య, పట్టణ నాయకులు పేరబోయిన బంగారి, రాయగిరి బాలకృష్ణ, బోధ స్వామి, సుబ్బూర్ నర్సయ్య, నమిల సంజీవ పాల్గొన్నారు.

## స్థానికేతరులు ఎన్నికలు జరిగే గ్రామాల్లో ఉండొద్దు

### సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె. నరసింహ

**ప్రజాపక్షం/సూర్యాపేట** : ఓటర్లు కాని వారు స్థానికేతరులు ఎన్నికలు జరుగుతున్న గ్రామాలలో ఉండవద్దని జిల్లా ఎస్‌పి కె నరసింహ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండో విడత ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసిందన్నారు. జిల్లాలో పెన్‌పహాడ్, చివ్వెంల, మునగాల, మోతె, నడిగూడెం, అనంతగిరి, చిలుకూరు, కోదాడ మండలాల్లో రెండవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐదు అంచెల భద్రత నడుమ పటిష్టంగా ఎన్నికల బందోబస్తు నిర్వహిస్తామని తెలిపారు. రెండవ దశలో 1500 మంది సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహిస్తారన్నారు. ప్రజలు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రలోభాలకు గురికావద్దన్నారు. ప్రచారం ముగిసిన తర్వాత ఎవరైనా ప్రచారం చేసినట్లయితే అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సోషల్ మీడియా నందు అసత్యాలు ప్రచారం చేయవద్దు, సోషల్ మీడియాపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఎన్నికల ఫలితాల తర్వాత విజయోత్సవ సభలకు ర్యాలీలకు అనుమతి లేదని సూచించారు.

**పోలీసు చర్యలు, సూచనలు...** రెండవ విడత ఎన్నికల నేపథ్యంలో 163 బి.ఎన్.ఎస్.ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉన్నందున గుంపులుగా చేరవద్దన్నారు. పోలింగ్‌కు 44 గంటల ముందు నుండి, అనగా 12.12.2025 సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్ స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధమన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల, ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్ళే మార్గంలో లేదా దానికి సంబంధించిన వీధుల్లో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా ప్రలోభాలను సృష్టించకూడదన్నారు. పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల దూరం లోపల ఎలాంటి బూత్‌లను ఏర్పాటు చేయడానికి అనుమతిలేదన్నారు. అభ్యర్థికి లేదా వారి పక్షాన ఒక్క బూత్‌ను మాత్రమే 200 మీటర్ల పరిధికి వెలుపల ఏర్పాటు చేయాలి, ప్రతి బూత్‌కు ఒక , రెండు కుర్చీలు మాత్రమే అనుమతించబడుతాయని తెలిపారు. వాతావరణ పరిస్థితుల నుండి రక్షించుకోవడానికి గొడుగు లేదా టార్పాలిన్ ముక్కను ఉపయోగించవచ్చు. బూత్‌ను టెంట్లు లేదా ఇతర మార్గాల ద్వారా మూసివేయడానికి వీలులేదని సూచించారు. బూత్‌ల ఏర్పాటుకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలి, స్థానిక అధికారుల నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. బూత్‌లో ఇచ్చే చీటీలపై అభ్యర్థి పేరు లేదా గుర్తు లేదా రాజకీయ పార్టీ పేరు ఉండకూడదన్నారు. కేవలం తెల్ల కాగితంపై మాత్రమే ముద్రించాలి. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధి లోపల ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్‌లు, వైర్‌లెస్ సెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించడానికి లేదా తమవద్ద ఉంచుకోవడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎన్నికల భద్రత దృష్ట్యా, మద్యం దుకాణాలు (వైన్ షాపులు) డిసెంబర్ 12 సాయంత్రం 5 గంటల నుండి డిసెంబర్ 15 ఉదయం 10 గంటల వరకు పూర్తిగా మూసి ఉంచాల్సి ఉంటుందని వివరించారు. ఎవరైనా మద్యం అక్రమంగా రవాణా చేసినా, నిల్వ చేసినా లేదా తమ వద్ద ఉంచుకున్నా, వారిపై కేసులు నమోదు చేయబడుతాయని హెచ్చరించారు. ఓటర్లు పోలింగ్ కేంద్రం లోపలికి ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపుకార్డు మాత్రమే అనుమతించబడుతుందన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సిరా (ఇంక్), వాటర్ బాటిళ్లు, కత్తులు లేదా భద్రతా సిబ్బంది, అనుమానించే ఇతర ఎలాంటి వస్తువులను కూడా తమవెంట తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాలలో స్థానికేతరులు లేదా బయటి వ్యక్తులు ఎవరూ ఉండరాదని అన్నారు. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే, ఎక్కడ గుమ్మిగూడకుండా తమ నివాసాలకు తిరిగి వెళ్లాలని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత



విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రదర్శనలు నిర్వహించడానికి అనుమతి లేదన్నారు. నిషేధాన్ని ఉల్లంఘించి ఎవరైనా ర్యాలీలు నిర్వహించినట్లయితే, వారిపై కేసులు నమోదు చేయబడుతాయన్నారు. ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

# ప్రలోభాలకు లోనై ప్రశ్నించే హక్కు కోల్పోవద్దు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కష్టపడే వారిని ఎన్నుకోవాలని, ప్రలోభాలకు లోనై ప్రశ్నించే హక్కును కోల్పోవద్దని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఐదు సంవత్సరాలకు ఒక సారి వచ్చే ఓటు హక్కును నోటుకు, మద్యానికి అమ్ము కోవద్దని, గ్రామాభివృద్ధి కోసం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయడానికి స్థానికంగా ప్రజాక్షేత్రంలో ఉండి సమస్యలను పరిష్కరించగల నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు నిజాయితీ నిబద్ధత కలిగి ఉండే వారిని ఎన్నుకుంటే గ్రామాలు, ప్రజలు బాగుపడ్తారన్నారు.

# రవి సేవలు స్ఫూర్తిదాయకం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణానికి చెందిన యూనివర్సల్ యోగా మాస్టర్ డాక్టర్ పరంగి రవి సేవలు స్ఫూర్తిదాయకమని రహదారులు, భవనాలు, జాతీయ రహదారులశాఖ కేంద్రమంత్రి శ్రీహర్ష్ మల్హోత్ర అభివర్ణించారు. సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొంటూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న డాక్టర్ రవిని అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం వరల్డ్ హ్యూమన్ రైటర్స్ హైద్రాబాద్ వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ పరంగి రవిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ నిర్వాహకులు యోగ్రాజ్ శర్మ, విజయ్‌మాలిక్, డాక్టర్ చంద్ర కాంత్, సంభావి పాండవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దార్థ విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని చిల్లాపురం, వాచ్యాతండా గ్రామాల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్థ శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడ్డాయన్నారు. జానపాటి శ్రీనివాస్, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, రవినాయక్ పాల్గొన్నారు.

# ముగిసిన రెండో విడత ఎన్నికల ప్రచారం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని 34 గ్రామపంచాయతీలలో మూడు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మిగతా 31 పంచాయతీలకు ఈనెల 14న ఎన్నికలు జరుగుతున్నాయి. ఆదివారం జరగనున్న ఎన్నికల సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల ప్రచారం ముగిసింది. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లను మభ్య పెట్టేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీల ప్రధాన అభ్యర్థులు బిరియాని, మద్యం బాటిళ్లతో ఓటర్లను ఆకట్టుకునేందుకు గడపగడపకు తిరుగుతున్నారు.

# నాతాల వెంకట్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నాతాల వెంకట్‌రెడ్డిని ప్రజలంతా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గాజులమల్కాపురం గ్రామంలో నాతాల వెంకట్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి రామకృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బండి మధుసూదన్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీరాములు, మండల కాంగ్రెస్ నాయకులు కుందూరు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులు పరిశోధనల వైపు మళ్లాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యార్థులు పరిశోధనల వైపు మళ్లినప్పుడే నవ కల్పనలు చోటు చేసుకుంటాయని పరిశోధనలు లేని విద్య సామాజిక అభివృద్ధికి ఉపయోగపడదని మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. అల్లం కిరణ్ 18వ వర్ధంతి సందర్భంగా స్థానిక మిర్యాలగూడలోని లోటస్ హైస్కూల్‌లో అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ కవి, రచయిత అల్లం రాజయ్య మాట్లాడుతూ అల్లం కిరణ్ కన్న కలలు నెరవేరాలంటే ప్రతి విద్యార్థి శాస్త్రీయమైన విద్యను అభ్యసించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో నైతిక విలువలతో కూడిన విద్యను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. కార్యక్రమంలో అల్లం వీరయ్య,ఆనంద చక్రపాణి, అంబటి సురేంద్రరాజు, బాలాజీనాయక్, వరప్రసాద్, కందుకూరి సుదర్శన్, కొండల్‌రెడ్డి, పున్నా కృష్ణమూర్తి,కస్తూరి ప్రభాకర్, అంబటి నాగయ్య, డాక్టర రాజు, సాహితి, కిరణ్, దశరథరెడ్డి, శ్రీధర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో శివాలయ గుడి నిర్మాణం పూర్తి చేస్తా



**ప్రజాపక్షం/మునగాల:** నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో శివాలయ గుడి నిర్మాణం పూర్తి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొల్లాపురి రాములమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని ముకుందాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ల సహాకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలో ప్రతినెల వైద్య శిబిరం, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తానని, గ్రామంలో సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

**ప్రజాపక్షం/చివ్వెంల :** గ్రామ పంచాయితీ సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రామకృష్ణను గెలిపించాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం మండలంలోని ఉర్లుగొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామకృష్ణను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, పిసిసి ఎస్‌సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జడ్‌పిటిసి చింతమళ్ళ రమేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# నిస్వార్థ సేవకులను ఆశీర్వదించి గెలిపించండి

**ప్రజాపక్షం/వలిగొండ :** కన్న ఊరుపై మమకారంతో సేవ చేయడానికి ముందుకు వచ్చిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి భీమిడి శైలజా లింగారెడ్డిని బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె గెలుపు కోరుతూ గ్రామంలో ఓటర్లను ఉద్దేశించి ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసే భీమిడి శైలజ లింగారెడ్డికి ఓటు వేసి మీ మద్దతు తెలపాలని ఆయన గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలోని గానుగబండ, రంగాపురం గ్రామ పంచాయతీలకు సిపిఐ తరుపున పోటీ చేస్తున్న కడియాల పద్మ, కట్ట కళ్యాణి లను అత్యధిక మేజార్టీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న ఎర్రజెండా బిడ్డలు కడియాల పద్మ, కట్టా కళ్యాణిలను గెలిపిస్తే గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. ఇతర పార్టీల నుంచి పోటీ చేస్తున్న వారు కేవలం ఎన్నికల్లో గుర్తింపు పొందటానికి అనేక మాయమాటలు చెప్పి మోసం చేసే ప్రమాదం ఉన్నదని, వారి మాటలకు మోసపోకుండా సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు .ఎన్నికల్లో సిపిఐ సర్పంచ్, వార్డు నెంబర్ల అభ్యర్థులకు మద్దతిస్తున్న టిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి, మాస్ లైన్ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నందిగామ వీరబాబును అత్యధిక మేజార్టీతో గెలిపించాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యరగాని నాగన్నగౌడ్ కోరారు. గురువారం పార్టీ అభ్యర్థిని, వార్డు సభ్యులను గెలిపించాలని స్థానిక కార్యకర్తలతో కలిసి నాగన్న ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చీకూరి అంజయ్య, శాసనాల నాగ సైదయ్య, యంగళ్‌రెడ్డి, రాంచంద్రా రెడ్డి,అంబళ్ల నరేష్, బెల్లంకొండ గురవయ్య, షేక్ బందేల్లి, మల్లిఖార్జున్, కాల్వ పెద్ద వెంకటేశ్వరరావు, రామయ్య, గోవిందరావు, కాల్వ రంగయ్య పాల్గొన్నారు.

# చివరి రోజు కాంగ్రెస్ ప్రచారం జోరు



**ప్రజాపక్షం/మోతె :** శుక్రవారం మండల కేంద్రంలో చివరిరోజు కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దోసపాటి భవాని ఉపేందర్ మాట్లాడుతూ గ్రామంలో నేటికి పరిష్కారం కానీ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తానని చెప్పారు. డబుల్ బెడ్‌రూం ఉన్న ప్రాంతంలో సిసి రోడ్ల నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. వీధి దీపాలు వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సామచిన్న వెంకట్‌రెడ్డి, వెంకన్న, ఉపేందర్ రెడ్డి, బొడ్డు నర్సయ్య, కనకయ్య, సాలయ్య, వీరబాబు, కృష్ణ, రామారావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని భక్తళాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లపు శేషాలక్ష్మి రాంమూర్తిని ప్రజలంతా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి చింతం వెంకటేశ్వర్లు, నెమ్మాది ఉపేందర్, యాట ఉపేందర్, నెమ్మాది పెద్దబాబు, నెమ్మాది కృష్ణయ్య, చినబాబు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఏసుక్రీస్తు బోధనలు అందరికి ఆచరనీయమని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బెతేల్ చర్చి పాస్టర్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి మాట్లాడారు. శత్రువుల పట్ల క్షమాగుణం, ప్రేమ కలిగి ఉండాలని క్రీస్తు భోదించిన సందేశం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి యండి ఫసియోద్దీన్, మార్కెట్ సిబ్బంది, క్రిస్టియన్ సహోదరులు పాల్గొన్నారు.

## జానిమియా మృతి పార్టీకి తీరని లోటు



**ప్రజాపక్షం/మోతె :** జానిమియా మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల మాజీ జడ్‌పిటిసి పంది ళ్ళపల్లి పుల్లారావు అన్నారు. శుక్రవారం మండల పరిధి లోని రావిపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ జానిమియా (90) పార్టీకి అందించిన సేవలు, గ్రామంలో అభివృద్ధికి ఆయన వేసిన బాట లను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట సుధాకర్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి తండు నాగమణి, సతీష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఒగ్గు రవిని గెలిపించాలి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఒగ్గు రవిని గెలిపించాలని సూర్యాపేట వ్యవ సాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒగ్గు రవిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గార్లపాటి వెంకట్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో యూనివర్సల్ హెల్త్ డే



**ప్రజాపక్షం/ రామన్నపేట:** లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటి ఆధ్వర్యంలో యూనివర్సల్ హెల్త్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా ఆదేశానుసారం మండల న్యాయ సేవాధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో మండల పరిధిలోని మునిపంపుల గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశ్విన్‌కుమార్, డాక్టర్ కల్యాణిల సమక్షంలో లీగల్ సర్వీసెస్ టీం సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కోక సబితలు కలిసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు దేవేందర్, మాధవిచారిల సమక్షంలో ప్యానల్ లాయర్ మామిడి వెంకట్‌రెడ్డి, గడ్డం నర్సింహా, వాలంటీర్లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కోక సబితలు హాజరై కార్యక్రమం నిర్వహించి ప్రజలకు చట్టపరమైన, మాతాశిశు ఆ రోగ్యం, అత్యవసర సేవలు, ఉచిత చికిత్స అం దుబాటులో ఉన్న వ్యాదులకు సంబంధించి ఉచిత చికిత్స అందుబాటులో ఉన్న వ్యాదులకు సంబం ధించిన హక్కులను తెలియచేసి, జాతీయ ఆరోగ్య పథకాల కింద ఉచిత చికిత్స గురించి తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, గర్భిణీలు, రోగులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా



**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి శివరాత్రి నరసింహను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధికమైనతో గెలిపించాలని శివరాత్రి నరసింహ జంగారెడ్డిపల్లి గ్రామ ప్రజలను కోరారు. సర్పంచ్ అభ్యర్థిగా నన్ను గెలిపించినట్లయితే భువనగిరి సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో జంగారెడ్డిపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, బద్దం రఘుపతి రెడ్డి, శివరాత్రి నరసింహ, శివరాత్రి రవి, వరికుప్పల మల్లేశం, ఆలకుంట్ల అంజయ్య, గొంత రాములు, తదితర నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొని శివరాత్రి నరసింహను సర్పంచి అభ్యర్థిగా బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అదేవిధంగా గ్రామంలోని శివరాత్రి నరసింహ ప్యానెల్ ఎనిమిది మంది వార్డు మెంబర్‌లను వారికి గుర్తు కేటాయించిన గుర్తులలో ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

## మైండ్ గేమ్ ఆడుతున్న కాంగ్రెస్‌ను నమ్మొద్దు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మాయమాటలు చెప్పి మైండ్ గేమ్ ఆడుతున్న కాంగ్రెస్ మాటలు నమ్మవద్దని గతంలో బిఆర్‌ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఓటర్లను కోరారు. రేపు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా శుక్రవారం ఆయన పోచంపల్లి మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో సుడిగాలి ప్రచా రం చేసి పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి, మండల వ్యాప్తంగా అన్ని గ్రా మాలలో జరిగిన మౌలిక వసతుల కల్పనను వివ రిస్తూ తమ పార్టీ అభ్యర్థులకు కేటాయించిన గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీపీ మా దుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మండల పాటి అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ గుండు మధు, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు కా ర్యదర్శులు ప్రచారంలో పాల్గొన్నారు.

## డ్రై డే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అవసరం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** డ్రై డే కార్యక్ర మంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 2వ వార్డు కుడకుడ రోడ్డులో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, వైరల్ ఫీవర్స్ నివార ణకు ప్రతి ఇంట్లోనూ వారానికి ఒక్కరోజు డ్రైడే పాటించడం చాలా ముఖ్యమన్నారు. ఇంటి పరిస రాల్లో నిల్వ నీరు, ఖాళీ డబ్బాలు, ఉపయోగించిన టైర్లు, ఏసి ట్రేలు, కూలర్ నీరు వంటి చోట్ల దోమలు పెరిగే అవకాశం ఎక్కువ అన్నారు. ప్రజలంతా తమ ఇళ్ళలోని నిల్వ నీటిని పూర్తిగా తొలగించి, డ్రై డేలో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ప్రజలకు సూచిం చారు. అధికారులు ఇంటింటికి వెళ్లి నిల్వ నీటి ప్రదే శాలను పరిశీలించి, దోమల వృద్ధిపై అవగాహన కల్పించారు. ప్రమాదకర ప్రాంతాల్లో బ్లీచింగ్, యాంటి లార్వా ద్రావణం పిచికారి చేశారు. ఈ కార్య క్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీరు శివప్రసాద్, వార్డు ఆఫీసర్ మహేష్, జవాన్లు కొండేటి వెంకన్న, పరుశురాములు పాల్గొన్నారు.





## సూది అనూష రాజశేఖర్ రెడ్డిని గెలిపించండి

**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్థి సూది అనూష రాజశేఖర్ రెడ్డిలను ఆశీర్వదించి కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయ కులు వాకిటి గంగిరెడ్డి, నాయిని నర్సిరెడ్డి, నాయిని మాధవరెడ్డి, వాకిటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి వెంకటరెడ్డి, మీసాల కిష్టయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే ధ్యేయం




**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** గ్రామాభివృద్ధే ధ్యేయంగా సర్పంచ్‌గా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి నారాయణ కృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామ పంచాయితీలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన సమస్యలైన తాగునీరు, పారి శుద్ధ్యం, రోడ్లు, విద్యుత్ సౌకర్యాల కల్పనే తన ప్రాధాన్యతలుగా ఆయన అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్ద డమే నా లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సంకరమద్ది శ్రావ్య సుధీర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య, ఏపూరి నగేష్, దేవేందర్ రెడ్డి, రాంరెడ్డి, మీసాల సోమయ్య, ఇంద్రయ్య పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండలంలో కాంగ్రెస్‌దే పైచేయి

### 24 గ్రామ పంచాయతీల్లో 16 కైవసం

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో తుంగతుర్తి మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీదే పైచెయ్యిగా నిలిచింది. మొత్తం 24 గ్రామ పంచాయతీల్లో ఆ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్య ర్థులు 16 స్థానాల్లో విజయం సాధించగా బిఆర్‌ఎస్ 5, బిజెపి 1, స్వతంత్ర అభ్యర్థులు 2 గెలిచారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ బలపర్చగా గెలుపొందిన గ్రామ పంచాయితీ వివరాలు ఇలా ఉన్నాయి. దేవుని గట్ట తండలో స్వాతి, కర్విరాలలో మోర సంధ్య, బాపన్‌బాయ్ తండలో బి. కోటేజీ, మానాపురంలో బానోతు నాగమ్మ, మంచ్యా తండలో లుకావత్ రాందాసు, ఏనెకుంట తండలో బానోతు రమేష్, రావులపల్లి ఎక్స్ రోడ్డులో గుగులోతు జ్యోతి, సంగెంలో కలకోట్ల మల్లేష్, సింగారం తండలో గుగులోతు సుధాకర్, బండ రామారంలో కోరుకప్పల నరేష్, గొట్టెపర్తిలో చిలకల మంజుల, గుడితండ, సూర్యతండ, తూర్పుగూడెం, వెలుగుపల్లి, ఖాసీతండలో విజయం సాధించగా, బిఆర్‌ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు వెంపటి, కొత్తగూడెం, రావులపల్లి, అన్నారం, గానుగుబండ గ్రామ పంచాయితీలలో గెలు పొందారు. బిజెపి బలపర్చిన అభ్యర్థి తుంగతుర్తి గ్రామ పంచాయి తీని కైవసం చేసుకుంది. స్వతంత్రులు రామన్నగూడెం తండ, కేశ వాపురం గ్రామ పంచాయితీలలో విజయం సాధించారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ నివాసంలో గానుగుబండ సర్పంచ్ మాతంగి వెంక టమ్మ ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. గానుగుబండ గ్రామంలో గురువారం జరి గిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన సంద ర్భంగా సేవా యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సర్పంచి మాతంగి వెంక టమ్మ కర్ణాకర్‌ను సన్మానించారు.



## అన్నదానం మహాదానం

**ప్రజాపక్షం/కోదాడ :** మాలధారులకు నిత్యాన్నాదానం మహాదానమని సాఫ్టవేర్ ఇంజనీర్ జంగా సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డు సన్నిదానంలో పట్టణానికి చెందిన గాలి రమేష్‌నాయుడు జ్ఞాపకార్ధం సోదరుడు గాలి శ్రీనివాస్ నాయడు దాత సహకారంతో న్విహిస్తున్న మాలధారుల నిత్యన్నదానం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీతారాంసింగ్, రామారావు, వెంకటేశ్వర్లు, కంచుకోమ్ముల సైదులు, మహాసలక్ష్మయ్య, కోట రాంబాబు, ఉపేందర్, శ్రీనివాసరావు, రంగారావు, రామారావు, గురుస్వాములు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యం



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** గ్రామ అభివృద్ధి నా ఏకైక లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి సుందరి రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో కార్యకర్తలతో కలిసి బ్యాటు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు పోకల రాములు, పోకల శ్రీనివాస్, ఇసుకపల్లి రవి, మట్టయ్య, శ్రీరాం, నారాయణ దాస్, వెంకన్న పాల్గొన్నారు.

## కాలభైరవునికి పూజలు



**ప్రజాపక్షం/చివ్వెంల :** కాలబైరవ అష్టమి సందర్భముగా చివ్వెంల మండలం ఉంద్రుగొండ గుట్టపై లోపల శ్రీశ్రీశ్రీ గంగ మల్లికార్జున స్వామి గుడి వెనుక గల పురాతన శ్రీకాల బైరవ విగ్రహానికి శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారికి అభిషేకం, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మడి కాయలతో దీపారధన చేశారు. గునగంటి వంశీధర్, కుంట్ల ధర్మార్జున్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఉయ్యాల సోమయ్య, అఖిల్‌రెడ్డి, పల్స సైదులు, శ్రీరంగం నర్సింహ, శ్రీశైలం, పోతుగంటి వెంకటాచారి, కె మధు, బిక్షం, సోలిపురం రవిచంద్ర పాల్గొన్నారు.

## సత్తాచాటిన బిఆర్ఎస్

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో జరిగిన ఎన్నిక హోరాహోరీగా కొనసాగింది. ఈ ఎన్నికల్లో ఉప సర్పంచ్ పదవికి జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ బలం మరోసారి రుజువైందని బీఆర్ఎస్ మద్దతుదారుడు మరియాల బాలర్సయ్య స్పష్టమైన ఆధిక్యంతో ఉప సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ రాజకీయాల్లో సత్తా చాటడని పలుగుల నవీన్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు తనపై పెట్టిన నమ్మకమే నాకు నిజమైన శక్తి అని వాసాలమర్రి అభివృద్ధికి ఇక మరింత ధాటిగా పనిచేస్తా అని ఉపసర్పంచ్ బాలనర్సయ్య స్పష్టం చేశారు.

# చండూరు మండలంలో విజయం సాధించిన నూతన సర్పంచ్‌లు

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండలంలో 19 గ్రామ పంచాయితీలో ఒక్క గ్రామ పంచాయితీ చొప్పరివారిగూడెం ఏకగ్రీవం కాగా గురువారం జరిగిన 18 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. మండలంలోలోని వివిధ గ్రామాలో గెలుపొందిన సర్పంచ్‌ల వివరాలు బంగారిగడ్డ బోయపల్లి సునీత శ్రీను (కాంగ్రేస్ రెబల్), బోడంగిపర్తి బొమ్మల సుగుణమ్మ (కాంగ్రేస్) , చామలపల్లి ముదిగొండ రామాంజనేయులు (బిజెపి), చొప్పరివారిగూడెం జాల వెంకన్న ( కాంగ్రేస్), దోనిపాముల దాసరి అలివేలు స్వామి( కాంగ్రేస్) , గొల్లగూడెం రావుల రజిత రవి (బిఆర్ఎస్) ,గుండ్రపల్లి ఉజ్జిని ఉష అనిల్ రావు( బిఆర్ఎస్), ఇడికూడ పాల్వాయి రమాదేవి శ్రవణ్ (స్వతంత్ర) , జోగిగూడెం ఆలేటి యాదయ్య (బిఆర్ఎస్) ,కస్తాల లేదన్న సత్యనారాయణ (సిపిఐ) ,కొండాపురం గిరి కరుణాకర్ (కాంగ్రేస్) ,నెర్మట నారపాక వసంత (బిఆర్ఎస్) ,పడమటితాళ్ల గాలెంక రాంబాబు (బిఆర్ఎస్) ,పుల్లెంల ముక్కముల వెంకన్న (కాంగ్రేస్) ,శిర్ధపల్లి దామెర రాములు (బిఆర్ఎస్) ,తాస్కానిగూడెం కొండ రజిత (బిఆర్ఎస్), తిమ్మారెడ్డిగూడెం కొండారెడ్డి అనిత (కాంగ్రేస్) ,తుమ్మలపల్లి బోయపల్లి రాజేష్ (కాంగ్రేస్) ,ఉడుతలపల్లి కావలి శివాని సురేష్ కాంగ్రేస్ లు విజయం సాధించారు.

# ఆరోగ్య రక్షణ చట్టాలపై అవగాహన




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రతి ఒక్కరికి అక్షరాస్యత ఎంత అవసరమో లీగల్ లిట్రసి అనగా చట్టాలపై అవగాహన కూడా అంతే అవసరమని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సిల్ నిమ్మల భీమార్జున్ రెడి అన్నారు.జిల్లా కేంద్ర ఆస్పత్రి నందు విశ్వ మానవ ఆరోగ్య రక్షణ చట్టాలపై అవగాహన దినోత్సవం సందర్భంగా అధ్యక్షతన సమావేశం జరిగినది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి ఆత్మగౌరారం తోటి సమాజంలో తలెత్తుకొని అందరితో సమానంగా తమ హక్కులను కాపాడుకుంటూ, ఎవరివల్ల అన్యాయానికి గురికాకుండా బ్రతకగలుగుతారు. దీనికోసమే డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పనిచేస్తుందని మా సేవల్ని వినియోగించుకోగలరని తెలియజేశారు.ఇంచార్జి సూపర్డెంట్ డాక్టర్ నాగేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఒక హక్కు గా మన భారత రాజ్యాంగం పీఠికలో ఉందని,దీనికి అనుగుణంగానే పల్లె దావకానలు, బస్తీ దవఖానాలు,సబ్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సిఎచ్‌సిలు,ఏరియా హాస్పిటల్స్ జిల్లా ఆస్పత్రులు ఏర్పాటు చేసి డాక్టర్స్ ద్వారా నర్సుల ద్వారా ఏఎన్ఎం ల ద్వారా ఆశా కార్యకర్తల ద్వారా ప్రజలందరికి ఆరోగ్యాన్ని 24 గంటలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారిడాక్టర్ తిరుపతిరావు, డాక్టర్లు, సిబ్బంది,నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ని అరాచకాలు సృష్టించినా ఎదురొడ్డి గెలిచాం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** అధికారం అడ్డం పెట్టుకొని ఎన్ని అక్రమాలు అరాచకాలకు పాల్పడిన తమ అభ్యర్థులు ఎదురొడ్డి నిలిచి గణనీయమైన విజయాలు అందుకున్నారని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం నల్లగొండలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పక్షాన గెలిచిన పలువురు సర్పంచ్‌లు ఉపసర్పంచులు,వార్డ్ మెంబర్లు.కంచర్ల భూపాల్ రెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా ఆయన సర్పంచులుగా,ఉప సర్పంచ్ లుగా,వార్డు సభ్యులుగా ఎన్నికైన వారిని శాలువాలతో సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.ఈసందర్భంగా కంచర్ల మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉంటూ ఎంతో తీవ్రమైన ఒత్తిడి లోనూ ఓ పక్క పోలీసులు అధికారులు కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకారని ఆరోపించారు. ఈ సందర్భంగా సర్వారం సర్పంచ్ గా తగుళ్ల శ్రీనయ్య 834 ఓట్ల భారీ మెజార్టీతో గెలిచినందుకు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పట్టణపార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్,తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచ్ ఎలుక శ్రీనివాస్ రెడ్డి,నూతన సర్పంచులు సాంబయ్య పాల్గొన్నారు.

# కన్నెగండ్ల ఆంజనేయులు సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని సర్వారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు కన్నెగండ్ల ఆంజనేయులు పరమ పదించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం బస్టాండ్ సెంటర్‌లో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాజీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ సాముల వెంకటరెడ్డి మాట్లాడుతూ కన్నెగండ్ల ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ కోసం అనేక సేవలు చేశారని గుర్తు చేశారు. కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలిచి కార్యకర్తలకు అండగా ఉన్న మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహిళా మైలా కళావతి సీతయ్య, మాజీ ఉప సర్పంచ్ సోమిరెడ్డి రామిరెడ్డి, శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి బారెడ్డి శ్రీనివాసరెడ్డి, సాముల కోటిరెడ్డి, దొంతగాని మట్టపల్లి, పెండెం కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## స్వతంత్ర అభ్యర్థి భారీ ర్యాలీ

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండలంలోని గణపవరం గ్రామ ఓటర్ల చూపు ఇప్పుడంతా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి బల్గూరి స్నేహ దుర్గయ్య వైపే వళ్ళినట్లుగా కనిపిస్తుంది. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి బల్గూరి స్నేహ దుర్గయ్యకు మద్ధతు తెలపడంతో గ్రామంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. చివరి రోజు ప్రచారం కావడంతో బిఆర్ఎస్‌తో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వాలీబాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## 11 క్రికెట్ అసోసియేషన్ జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన చండూరు విద్యార్థులు



**ప్రజాపక్షం/చండూరు:** ఇటీవల జరిగిన 11 క్రికెట్ అసోసియేషన్ జాతీయ స్థాయిలో చండూరు చెందిన మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ద్వితీయ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల అధినేత సిస్టర్ లూసి రోజ్ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కర స్పాండెంట్ సిస్టర్ పద్మలత, ప్రిన్సిపాల్ సిస్టర్ కల్పన ,తెరిస్సా ,సింధు, ఆరోగ్య పాలకూరి గణేష్, బోడ లింగస్వామి, సిద్ధి నాగరాజు పాల్గొన్నారు.

## ఎపిలింగోటం గ్రామ ఉపసర్పంచ్‌గా శంకర్



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** ఎపి లింగోటం గ్రామపంచాయతీ ఎన్నికల్లో మూడు వార్డులలో పోటీ చేసి గెలిచిన బిజెపి సభ్యులు ఉప సర్పంచ్ గా ఎన్నికైన బిజెపి జిల్లా నాయకులు కొరివి శంకర్ ఈ సందర్భంగా ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు, ఉపసర్పంచిగా మద్దతు ఇచ్చిన వార్డు సభ్యులకు, సర్పంచ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## అత్యధిక పంచాయతీలు కాంగ్రెస్ కైవసం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల పరిధిలోని 18 గ్రామపంచాయతీలకు 11న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థుల హవా కొనసాగింది.9 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోగా నాలుగు స్థానాలు బిఆర్ఎస్,నాలుగు స్థానాలు స్వతంత్ర అభ్యర్థులు,ఒక్క స్థానం సిపిఐ గెలుచుకుంది. స్వతంత్ర అభ్యర్థులు ఎటువైపు ఉంటారో అన్న చర్చ మొదలైంది.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాం

**ప్రజాపక్షం/వలిగొండ :** నాపై నమ్మకంతో బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని వెల్వర్తి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చెముడాల అనిత నర్సింగ్ యాదవ్ అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను తొలగించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇస్తూ కార్యకర్తలతో గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఉక్కుర్తి స్వామి, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, ఎడవల్లి నరసింహ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలు మెచ్చేలా సర్పంచ్‌లు పని చేయాలి

**-అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలి**
**-హామీల అమలు బాధ్యత నాదే**
**- నూతన సర్పంచ్‌ల అభినందన సభలో మంత్రి తుమ్మల**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గ్రామాల్లో వివాదాలు లేకుండా ప్రజలంతా మెచ్చేలా సర్పంచ్‌లు పాలన సాగించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రఘునాథపాలెం మండలంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లకు అభినందన కార్యక్రమాన్ని శుక్రవారం వీడియోస్ కాలనీ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు. ఇంచార్జీలుగా బాధ్యతలు నిర్వహించిన వారికి అభినందనలు తెలిపి శాలువలతో సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనమే పంచాయతీ ఎన్నికల ఫలితాలన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించారన్నారు. హామీలను అమలు చేసే బాధ్యత తనదని గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌లు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. రాజకీయాల్లో ఓపిక, సహనం ఉండా



లని సర్పంచ్‌లకు సూచించారు. ఓటు వేయమని అడగకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనను చూసి ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచారన్నారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా పార్టీలకు అతీతంగా సర్పంచ్‌లు బాధ్యతలు నిర్వహించాలన్నారు. ప్రజలు మెచ్చేలా పని చేసి మెరుగైన పాలనను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఆత్మ ఛైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వరరావు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను పలువురు అభినందించారు.

# భూ వివాదాల పట్ల పోలీస్ అధికారులు అవగాహన కలిగి ఉండాలి

**-సమస్యల పరిష్కారంలో వేగం, ఖచ్చితత్వం పాటించాలి**
**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** భూ వివాదాలు, భూ చట్టాల పట్ల పోలీస్ అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రిచెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఐపిఎస్ ట్రైనీ అభ్యర్థులకు భూ వివాదాలు, శాంతి భద్రతల నిర్వహణపై ఖమ్మంజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన క్యాంపు కార్యాలయం నుంచి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రభుత్వ ప్రజా సేవలు, భూ సమస్యల పరిష్కార విధానాలు, కోర్టు వ్యవహారాలు, పోలీస్ శాఖతో సమన్వయం, భూ భారతి, రెవెన్యూ చట్టాల అమలు వంటి కీలక అంశాలపై సమగ్రంగా వివరించారు. అవగాహన కార్యక్రమ అనంతరం ప్రశ్నలు, సమాధానాల సెషన్ నిర్వహించగా శిక్షణ పొందుతున్న ఐపిఎస్ అధికారులు పలు ప్రశ్నలు అడుగగా కలెక్టర్ వాటికి సమాధానం ఇస్తూ సమస్యలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్యాడర్‌లో పని చేయడానికి ఎంపికైన ఐపిఎస్ అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. భూ వ్యవహారాలకు సంబంధించి కనీస పరిజ్ఞానం, అవగాహన పోలీస్ అధికారులకు ఉండటం వల్ల శాంతిభద్రతల నిర్వహణలో చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో 70 శాతం నేరాలు భూ వివాదాలకు సంబంధించి జరుగుతాయని అర్బన్ ప్రాంతాల్లో కూడా భూ వివాదాలతో నేరాలు పెరగటం పరిపాటి అవుతుందన్నారు. భూ వివరాలకు సంబంధించి కనీస అవగాహన పోలీస్ అధికారులకు ఉంటే మరింత మెరుగ్గా శాంతిభద్రతలను పరిరక్షించే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. చారిత్రకంగా తెలంగాణ ప్రాంతంలో అనేక పోరాటాలు భూమికి సంబంధించి జరిగాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూముల ధరలు చాలా పెరిగాయని దీని వల్ల చాలా వివాదాలు ఏర్పడుతున్నాయన్నారు. భూ వివాదాలకు సంబంధించిన కేసులను పోలీసులు ఎవరితో ఇంటరాక్ట్ కావాల్సి ఉంటుంది, ప్రస్తుతం అమలవుతున్న భూ భారతి చట్టం వంటి అంశాలను పోలీస్ అధికారులు తెలుసుకోవాలన్నారు. ప్రతి జిల్లాకు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రత్యేకంగా ఉంటారని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ ఉంటుందని ప్రతి స్థాయిలో పోలీస్ అధికారులు రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే మెరుగైన ఫలితాలు లభిస్తాయన్నారు. ఈ వీడియో సమావేశంలో పలు రాష్ట్రాల క్యాడర్ ట్రైనీ పోలీస్ అభ్యర్థులు సోహల్, మనీషా మెహరా, రాహుల్, అయోషా ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల వారీగా సర్పంచ్‌ల మెజార్టీ

**-టై అయిన పుఠానితండా, టాస్‌లో కాంగ్రెస్ కైవసం**
**-ఒక ఓటుతో బిఆర్‌ఎస్ అభ్యర్థి విజయం**
**-అత్యధికంగా బూడిదంపాడులో 484 ఓట్ల మెజార్టీ**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గ్రామ పంచాయతీలకు రఘునాథపాలెం మండలంలో మొదటి విడతలో డిసెంబర్ 11న ఎన్నికలు జరిగాయి. మొత్తం 37 పంచాయతీలలో ఐదు ఏకగ్రీవం కాగా మిగిలిన 32 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 21, బిఆర్‌ఎస్ 11 స్థానాలను కైవసం చేసుకుంది. బూడిదంపాడు కాంగ్రెస్ అభ్యర్థి కె. విజయకుమారి అత్యధికంగా 484 ఓట్ల మెజార్టీతో గెలిచారు. పుఠానితండా పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి మూడు చిన్నకు 284 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మీనాక్షికి 284 ఓట్లు రావడంతో టై అయింది. దీనితో అధికారులు టాస్ వేశారు. ఈ టాస్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మూడు చిన్న గెలుపొందారు. అదేవిధంగా బద్యాతండా పంచాయతీలో బిఆర్‌ఎస్ అభ్యర్థి నునావత్ పెంట్యా ఒక ఓటు ఆధిక్యంతో కైవసం చేసుకున్నారు. అదేవిధంగా జింకలతండాలో దరావత్ సుగుణ మూడు ఓట్లతో విజయం సాధించారు. బూడిదంపాడులో కూరపాటి విజయకుమారి 484 ఓట్లు, వి. వెంకటాయపాలెం కాపా ఆదినారాయణ 384 ఓట్లు, వేపకుంట్ల పోట్లపల్లి రమాదేవి 196, కోటపాడు కొంటెముక్కుల వెంకటేశ్వర్లు 38, మంచుకొండ బానోత్ శంకర్ 268 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. శివాయిగూడెం బానోత్ సునీత 68, రాంక్యాతండా గుగులోత్ మూర్తి 45, బాద్యతండా నునావత్ పెంట్యా ఒకటి, జికె బంజర మాలోత్ జ్యోతి 84, మూలగూడెం జర్పుల రవీందర్ 79, కెవి బంజర భూక్యా సరిత 28, లచ్చిరాంతండా మాలోత్ సుశీల 42 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎన్‌వి బంజర జర్పుల సౌందర్య 129, కొర్లబోడు తండా భూక్యా చిన్నయ్య 31, దొనబండ తేజావత్ నవీన్ 146, జింకలతండా దరావత్ సుగుణ మూడు ఓట్లు, పరికలబోడుతండా తేజవత్ శిరీష 190, బావోజీతండా దరావత్ మంగీ 40, రజబ్‌అలీ నగర్ బానోత్ ధరిమి 138, విఆర్ బంజర భూక్యా రమణ 140, హర్యాతండా బానోత్ స్వాతి 150 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పుఠానితండాలో టై కావడంతో టాస్‌లో మూడు చిన్న విజయం సాధించారు. సూర్యతండా భూక్యా సక్రియ 64, పువ్వాడ నగర్ షేక్ సిద్ధిఖ్ 53, చెరువుకొమ్ము తండా భూక్యా బాషా 242, ఈర్లపుడి కేలోత్ గీత 153, పాపటపల్లి ఊయ్యూరు ద్రాక్షవతి 171, చిమ్మపుడి కోటేరు నర్సిరెడ్డి 171, చింతగుర్తి తమ్మిని ప్రియాంక 60, కోయచలక బలుసుపాటి శేషయ్య 144, గణేశ్వరం భూక్యా నాగేశ్వరరావు 5, పంగిడి భూక్యా స్వాతి 73 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

# కిష్టారంలో వార్ వన్ సైడ్

**విజయం దిశగా దూసుకెళ్తున్న సర్పంచ్ అభ్యర్థి నరుకుళ్ళ రాజేశ్వరి**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి నరుకుళ్ళ రాజేశ్వరికి ఓటర్లు నీరాజనాలు పలుకుతున్నారు. ఓటర్ల ఉత్సాహం చూస్తుంటే వార్ వన్ సైడే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. కాంగ్రెస్ ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు దయానంద్ విజయ్ కుమార్ ల సన్నిహితులు నరుకుళ్ళ అప్పారావుకు మొదటి నుండి గ్రామంలో మంచి పేరుండటం. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామంలోని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించటం, పెన్షన్లు, కళ్యాణలక్ష్మి , షాదీ ముభారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి లాంటి చెక్కులను త్వరగా చేపించటంతో ఆయన కిష్టారం ప్రజలకు బాగా దగ్గరయ్యారు. బోళాశంకరుడిగా అప్పారావుకి ఉన్న పేరు ఆయన సతీమణి నరుకుళ్ళ రాజేశ్వరి గెలుపుకు దోహదం చేస్తుందని. అంతేకాకుండా మాస్ లో ప్రత్యేక క్రేజ్ సంపాదించిన చరిష్మా ఉన్న నాయకులు ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ ఆశీస్సులు, కాంగ్రెస్ పార్టీ మద్దతు వారి గెలుపును నల్లేరుపై నడకను చేశాయంటున్నారు విశ్లేషకులు. ఈ నెల 17న జరగనున్న ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీ అందించాలని నరుకుళ్ళ రాజేశ్వరి ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

# కత్తెర గుర్తుకు ఓటేస్తే కష్టాలు తీరుస్తా

**సర్పంచ్ అభ్యర్థి దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు)**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఈనెల 17న జరగనున్న ఎన్నికలలో కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించాలని, కత్తెర గుర్తుపై ఓటేస్తే కష్టాలు తీరుతాయి అంటున్నాడు బేతుపల్లి సర్పంచ్ అభ్యర్థి దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు). మీ బలం, మీ ఆశీర్వాదంతో బేతుపల్లి సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని మీరంతా దీవించాలని ఇంటింటికి తిరిగి ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు అమ్ములు. గ్రామంలో ఉన్న సమస్యలు తీరాలంటే సమస్యలు తెలిసిన నాయకులను ఎంచుకోవాలని, అప్పుడే ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుందని, ప్రజా సమస్య పట్టని వారికి పట్టం కడితే పనులు జరగవంటున్నాడు దొడ్డా రాజేంద్రప్రసాద్. అనునిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ఎందరికో సేవ చేశానని, ఒక్క అవకాశం ఇస్తే మీ అందరికీ మరింత సేవ చేస్తానని ఈనెల 17న జరిగే ఎన్నికలలో కత్తెర గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓట్లర్లకు విజ్ఞప్తి చేస్తున్నాడు అమ్ములు. ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్న అమ్ములుకు రోజు, రోజుకు ప్రజాదారణ పెరుగుతుందని, సౌమ్యుడిగా, మంచి మనిషిగా, అందరిలో ఒకడిగా ఉండే అమ్ములును గెలిపించుకుంటామని బిఆర్ఎస్, బిజేపి నాయకులతో పాటు అమ్ములు సానుభూతిపరులు చెప్తున్నారు.

# బ్యాట్ గుర్తుపై ఓటేస్తే పేదల పక్షాన నిలబడతా

**సర్పంచ్ అభ్యర్థి పొన్నగంటి జోగారావు**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఈ నెల 17న జరగనున్న ఎన్నికలలో బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే పేదల పక్షాన నిలబడతానని హామీ ఇస్తున్నారు ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కృష్ణాపురం సర్పంచ్ అభ్యర్థి పొన్నగంటి జోగారావు. గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా కృషి చేస్తానని, వ్యవసాయ భూముల్లోకి వెళ్లేందుకు రహదారులు మరమ్మత్తులు చేపిస్తానని, త్రాగునీటి సమస్య లేకుండా చేయడమే కాకుండా ప్రతి ఒక్కరికి నిత్యం అందుబాటులో ఉంటానని తెలియజేస్తున్నారు. రానున్న రోజుల్లో పంచాయితీని శరవేగంగా అభివృద్ధి చేసి రాష్ట్ర చిత్రపటంలో గుర్తింపు దక్కేలా చేస్తానని హామీ ఇస్తున్నారు. బ్యాట్ గుర్తుపై ఓటేసి అభివృద్ధికి స్వాగతం పలకాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు జోగారావు.

# ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా

**ప్రచారంలో దూసుకుపోతున్న సిపిఐ బలపరచిన అభ్యర్థి**





**ప్రజాపక్షం/పెనుబల్లి:** ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని లింగగూడెం పంచాయతీ సిపిఐ బలపరచిన అభ్యర్థి వట్టం నాగమణి అన్నారు. సీపీఐ బలపరిచిన అభ్యర్థి వట్టం నాగమణి ప్రచారంలో దూసుకుపోతున్నారు. లింగగుడెం పంచాయతీ పరిధిలోని ఇంటింటికి తిరిగి ప్రచారంలో సర్పంచ్ గా గెలిపించి గ్రామ పంచాయతీ సేవ చేసే భాగ్యం కలించాలని ప్రజలను కోరారు. సిసి రోడ్లు, డ్రైనేజి లు , మంచినీటి సదుపాయం వంటి అభివృద్ధి పనులుచేస్తామని సమస్యలు పరిస్కరిస్తామని, గ్రామంలోని పారిశుద్ద్యం నిర్మూలించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఈ ఎన్నికల్లో నిజాయితీకి, నిబద్ధతకు, అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వట్టం నాగమణి కోరారు.ప్రచారం లో సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, కారం రాములు, మధు పాల్గొన్నారు.

# ఈ గెలుపు ఆదర్శం అభినందనీయం



ప్రజాపక్షం/ఖమ్మం : ఎన్నికలం ఖర్చు మరి స్థానిక ఎన్నికలంటే ప్రలోభాల పర్వం తారా స్థాయికి చేరుతుంది. వందల్లో ఓట్లు ఉంటే లక్షల్లో ఖర్చు పెడుతున్నారు. సామ దాన భేధ దండోపాయాలు ప్రయోగించడం అలవాటుగా మారిపోయింది. అటువంటి చోట నామినేషన్ ఫీజు తప్ప మరో ఖర్చు లేకుండా సర్పంచ్‌గా భారీ మెజార్టీతో విజయం సాధించడంతో పాటు తనతో పాటు పోటీ చేసిన 10 మంది వార్డు సభ్యులను సైతం గెలిపించుకున్న తీరు ఆయనది. ఏ పదవి అయినా ఆయన పోటీ చేస్తే చాలు గెలుపు ఆయనదే. ఓటమి చవి చూడని నేతగా ఆయన ఖ్యాతిగడించాడు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో చింతలచెర్వు కోటేశ్వరరావు అంటే తెలియని వారు ఉండరు. సిపిఎం నేతగా ఆయన అందరికి చిరపరిచితుడు. గ్రామ స్థాయి నాయకుని నుంచి జిల్లా కమిటీ సభ్యుల వరకు ఆయన ఎదిగాడు. ఇక ప్రజాప్రతినిధిగా ఒక ఎంపిని మినహా ఆయన మండలంలో చేయని పదవి లేదు. గ్రామ సర్పంచ్‌గా, సహకార సంఘం అధ్యక్షులుగా, ఎంపిటిసిగా, జెడ్పిటిసిగా పనిచేశారు. మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన కోటేశ్వరరావు వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పని చేసి నీతి, నిబద్ధతతో ఎదిగారు. ఆత్మీయ పలకరింపే ఆయన పెట్టుబడి. అటువంటి వ్యక్తి ఈనెల 11న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పెద్దబీరవల్లి సర్పంచ్‌గా భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. 300 నుంచి 400 ఓట్లు ఉన్న గ్రామ పంచాయతీలో లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ ఒక్కో ఓటును రెండు వేల నుంచి ఐదువేలు ఖర్చు పెట్టి చేస్తున్న ఈ రోజుల్లో నామినేషన్ ఫీజు, కరపత్రం ఖర్చు తప్ప రూపాయి ఖర్చు లేకుండా 461 ఓట్ల మెజార్టీతో ఆయన గెలుపొందారు. ఈ గెలుపు అందరికీ ఆదర్శం కావాలి. విచ్చలవిడి ఖర్చుతో ప్రలోభాలకు గురి చేస్తూ ఎన్నికలలో ఖర్చు పెట్టి రాజకీయాలను వ్యాపార క్షేత్రంగా మారుస్తున్న కొద్ది మందికి ఈ గెలుపు గుణపాఠం కావాలి.


# నేరడ మనస్సు గెలిచిన నేతాజీ

**-రాజకీయ వారసత్వాన్ని నిలిపిన జర్నలిస్ట్**



ప్రజాపక్షం/ ఖమ్మం : కమ్యూనిస్టు పార్టీ కుటుంబంలో జన్మించిన ఆయన విద్యార్థి దశ నుంచి సిపిఐ అనుబంధ సంఘాల్లో పని చేశారు. జీవన ప్రయాణంలో కుటుంబ పోషణ కోసం జర్నలిస్టుగా మారిన అనతి కాలంలోనే తన ప్రతిభా పాఠవాలతో ఉన్నత స్థాయికి ఎదిగాడు. ఎలక్ట్రానిక్ మీడియాలో వివిధ స్థాయిల్లో అత్యంత కీలకంగా వ్యవహరించాడు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలన్న భావన రావడంతో ఆయన ఒక్కసారిగా గ్రామం వైపు దృష్టి కేంద్రీకరించాడు. అలా దృష్టి నిలిపాడో లేదో ఇలా 426 ఓట్ల మెజార్టీతో సర్పంచ్‌గా ఎన్నికయ్యాడు. ఆయనే దూసరి నేతాజీ. తాత స్వామిగౌడ్, తండ్రి శ్రీరాములు ఇద్దరు కమ్యూనిస్టు పార్టీ నాయకులే. వారి వారసత్వాన్ని అందుకున్న నేతాజీ ఏఐఎస్ఎఫ్‌లోనూ, ఏఐవైఎఫ్‌లోనూ, జిల్లా స్థాయిలో వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత చింతకాని మండల విశాలాంధ్ర విలేకరిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగారు. 99 టివి ఏర్పాటుతో ఇప్పుడు రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో ఉన్న సమర్థులలో ఒకరిగా నేతాజీ పేరొందారు. ప్రస్తుతం సుమన్ టివిలో కీలక బాధ్యతల్లో ఉన్నారు. ఈనెల 11న జరిగిన నేరడ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థిగా బరిలో నిలిచి అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. తాను ఎక్కడ పని చేసినా గ్రామస్తులకు ఏ సాయం కావాలన్న వెనుకాడే వాడు కాదు. ఆసుపత్రుల దగ్గర నుంచి ప్రభుత్వ కార్యాలయాల వరకు గ్రామస్తులకు సేవలు అందించి వారి మనస్సు గెలిచిన నేతాజీ సర్పంచ్‌గా గెలిచాడు. రాజకీయ వారసత్వాన్ని నిలబెట్టాడు. ఎక్కడ పనిచేసినా తాను కమ్యూనిస్టునని చెప్పుకునే నేతాజీ నేటి యువతరానికి ఆదర్శం. నేతాజీ సోదరుడు దూసరి గోపాలరావు సిపిఐ చింతకాని మండల కార్యదర్శిగా పనిచేస్తుండగా తండ్రి శ్రీరాములు గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. మరో సోదరుడు కళ్యాణ్ జర్నలిస్టుగా ఉన్నారు. విశేషమేమిటంటే 30 ఏళ్లుగా నేతాజీ యూత్ పేరుతో నేరడ గ్రామంలో ఉమ్మడి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిరాటకంగా నిర్వహిస్తున్నారు.

# హోటల్‌పై పెట్రోల్‌తో దాడి.. నిప్పంటించిన దుండగులు



ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : నగరంలోని ఇల్లెందు రోడ్డు పాపిరెడ్డి కన్వెన్షన్ హాల్ పక్కన ఉన్న సెటు హోటల్‌పై గుర్తుతెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి పెట్రోలు పోసి నిప్పంటి దాడికి యత్నించారు. అర్బన్ పోలీసులు, బాధితుడు కాటేపల్లి జనార్ధన్ కథనం ప్రకారం ఎన్ఎఫ్ఎస్ సమీపంలో నివాసం ఉండే కాటేపల్లి జనార్ధన్‌కు పాపిరెడి కన్వెన్షన్ పక్కన హోటల్ ఉంది. రోజువారిగా జనార్ధన్ శుక్రవారం తెల్లవారుజామున హోటల్‌కు వచ్చాడు. చేసే సరికి పెట్రోల్ కాలి మసిబారి ఉండటంతో అగ్నిప్రమాదం జరిగినట్లు బావించి వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న అర్బన్ పోలీసులు స్థానికులు, హోటల్ సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. ఆప్రాంతాన్ని పరిశీలించగా ఖాళీగా పడిఉన్న ఒక బాటిల్‌ను గుర్తించారు. అందులో కొద్దిపాటి పెట్రోలు ఉండటంతో దానిని దాడికి ఉపయోగించినట్లుగా అనుమానం వ్యక్త చేశారు. దుండగులు బాటిల్‌తో పెట్రోలు వెంట తెచ్చి హోటల్ షెటర్‌పై పోయడంతో పాటు కింద నుంచి గది లోపలికి పోసి నిప్పంటించి ఉంటారని బావించారు. ఈప్రమాదంలో సుమారు ఇరవై వేల రూపాయల విలువ చేసే ఖాళీ బస్తాలతో పాటు వాటర్‌బాటిల్స్ దహనం అయినట్లు బాధితుడు తెలిపారు. వాటర్ బాటిల్స్‌కు నిప్పంటుకుని కాలడంతో నీరు బయటకు రావడంతో గది మొత్తం మంటలు వ్యాపించకుండా అదుపులోకి వచ్చిఉంటాయని లేకుంటే అస్థినష్టం భారీగా ఉండేదని వాపోయ్యారు. గిట్టని వారు ఈఘుతుకానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి : ఎంపి



ప్రజాపక్షం/పాల్వంచ : ఈ నెల 14వ, తేదీన జరిగే సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి కోరారు. మండల పరిధి చంద్రాలగూడెం, రేగుల గూడెం, బంజెర, మల్లారం, లక్ష్మీదేవిపల్లి, ఉల్వనూరు, కారెగట్టు, రెడ్డిగూడెం, పాత సూరారం, కొత్తసూరారం, తోగ్గూడెం గ్రామాలలో శుక్రవారం విస్తతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని కావునా గ్రామాలలో మరింత అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికలు మీ ఊరికి సంభందించినవని కావునా ఏ అభ్యర్థికి ఓటేయాలలో విచక్షణతో ఆలోచించి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఇందిరమ్మ గృహాలలో అవకతవకలు జరిగితే నా దృష్టి తీసుకొని రావాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌తో చర్చించి సమస్యకు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఊరిలో కూడా కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు, మాజీ జెడ్‌పిటిసిలు బరపటి వాసుదేవరావు, ఎర్రంశెట్టి ముత్తయ్య, మార్కెట్ కమిటి మాజీ చెర్మన్ జాలె జానకిరెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రటరి నాగా సీతారాములు, పెద్దమ్మతల్లిగుడి ధర్మకర్తల మండల చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, సభ్యులు చీకటి కార్తీక్ మరియు ఊకంటి గోపాలరావు, కొండం వెంకన్నగౌడ్, వై. వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్, వెంకటాచారి తదితర నాయకులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓడిస్తే మీ గ్రామానికి మేము రావటం కుదరదు. మీ సమస్యల కోసం మీరే మా దగ్గరకు రావాల్సిన అవసరం వస్తుందని పరోక్షంగా హెచ్చరించటం గమనార్హం.

## 18 నుంచి నిరవధిక సమ్మె : ఏఐటియుసి



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు నూతన మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్మికులు వేతనాలు అందక గత ఆరు నెలలుగా ఇబ్బందులు పడుతున్నామని ఈ నెల 18వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తహశీల్దార్ పులి సాంబశివుడుకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పాటు నుంచి కార్మికులు వేతనాలు అందక అప్పుల పాలై అష్ట కష్టాలు పాలవుతూ ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారని కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం స్పందించి వారికి వేతనాలు అందించాలని ఆరు నెలల నుంచి పస్తులతో జీవితాలు జీవిస్తున్నారని తహశీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు దామాల దయాకర్ రావు మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఊడల కృష్ణ, కార్యదర్శి వజీరామియా, నాయకులు జినుగు మణిరాజు, చింతపల్లి శ్రీను, ప్రకాష్ మోదుగు సీతమ్మ, యశోద మున్సిపాలిటీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ అనితకు సన్మానం



ప్రజాపక్షం/వైరా: వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంచర్ల అనిత 126 మెజార్టీతో విజయం సాధించారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్, టిడిపి బలపరిచిన సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంచర్ల అనిత సమీప కాంగ్రెస్ ప్రత్యర్థిపై మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు సాయిబాబు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు నూతన సర్పంచ్ అనితకు శాలువాతో సత్కరించి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తారి నాగరాజు, గుమ్మా రోశయ్య, కొణిదల కోటేశ్వరరావు, వెంపటి నాగేశ్వరరావు, శ్రీరామనేని చక్రధరరావు, కందుల ఓంకార్, ఏ.రాధాకృష్ణ, కంచర్ల మధు తదితర నాయకయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం పట్ల హర్షం

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు**



ప్రజాపక్షం/వైరా: తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడత ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం పట్ల టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తద్వారా వారి జీవన స్థాయి ప్రమాణాలను పెంచడంతో ముందుండని, దీనివలన ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలిచి కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులను పెద్ద ఎత్తున గెలిపించారని, గెలిచిన సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు కట్ల రంగారావు అభినందనలు తెలియజేశారు.

## పొత్తు ధర్మాన్ని విస్మరించిన కాంగ్రెస్




ప్రజాపక్షం/ మణుగూరు : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పొత్తు ధర్మాన్ని విస్మరించిందని సిపిఐ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ తీరు మార్చుకోవాలని వారు సూచించారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఈనెల 11న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిపిఐ ఒక అవగాహనతో పోటీ చేశాయని కాని సమితి సింగారం గ్రామ పంచాయతీలో ఒప్పందానికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిందన్నారు. కూనవరం, సమితి సింగారం తదితర పంచాయతీల్లో సిపిఐ కాంగ్రెస్‌కు మద్దతునిచ్చిందని కాని సమితి సింగారంలో సిపిఐకి ఉప సర్పంచ్ ఇవ్వకుండా మాట తప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి మార్చుకోకపోతే భవిష్యత్తులో రాజకీయ అవగాహనకు ఇబ్బందులు ఎదురవుతాయని వారు హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ నాయకులు మోహన్‌రావు, జక్కుల రాజబాబు, సుధాకర్, కుటుంబరావు, మంగి వీరయ్య, రాయల భిక్షం, జి. వెంకటేశ్వర్లు, తోట రమేష్, సురేష్, వజ్జా వెంకటేశ్వర్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సారపాక సర్పంచ్‌గా కిషోర్ నాయక్



ప్రజాపక్షం/బూర్గంపాడు: సారపాక గ్రామ పంచాయితీకి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం బలపర్చిన కూటమి అభ్యర్థి గుగులోత్ కిషోర్ నాయక్ సమీప ప్రత్యర్థి ధరావత్ చందునాయక్‌పై 2990 ఓట్లతో ఘన విజయం సాధించారు. పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులతో బరిలోకి దిగిన కిషోర్ నాయక్‌కు 4945ఓట్లు రాగా, సమీప ప్రత్యర్ధి చందు నాయక్‌కు కేవలం 1955 ఓట్లు మాత్రమే వచ్చాయి. అత్యధిక వార్డులు కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్‌కు మద్దతుగా గత కొన్ని రోజులుగా కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం, ఐటిసి టివిఎన్‌టియూసి, ఐఎన్‌టియుసి, ఇండిపెండెంట్ నాయకులు కార్యకర్తలు గ్రామం విస్తృతంగా వాడవాడలా తిరిగి, గతంలో సర్పంచ్‌గా పని చేసిన వారి కుంభకోణాలు, బ్లాక్ మెయిల్ రాజకీయాలు వివరించారు. కిషోర్ నాయక్ విజయానికి బాటలు వేశారు. సారపాక సమగ్ర అభివృద్ధికి, మ్యానిఫెస్టో అమలుకు కట్టుబడి ఉన్నానని కిషోర్ నాయక్ తెలియజేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన కన్నేదారి రమేష్‌ను ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.